News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :291 | ఖమ్మం | ఆదివారం, నవంబర్ 22, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి!



- దేశ ఆలోచనా విధానంలో మార్పుతోనే అభివృద్ధి సాధ్యం: ప్రధాని మోదీ
- ఐఐటీ ఖరగ్‌పుర్ వజ్రోత్సవాల్లో ప్రసంగం..
- అంతరిక్ష, సెమీకండక్టర్ రంగాల్లో పురోగతిపై ప్రస్తావన
- పేదరికంపై ఆలోచనా విధానంలో మార్పు



కశ్మీర్ లోయలో ఉగ్రవాదులే లేరు!

- ఆర్టికల్ 370 రద్దుతో వేర్పాటువాదానికి ముగింపు
- పుల్వామా ఎన్‌కౌంటర్‌లో చివరి క్రియాశీల కశ్మీరీ ఉగ్రవాది హతం
- అరుణాచల్ పోలీసులకు ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్ ప్రదానం చేసిన కేంద్ర హోంమంత్రి



ఒక్కో కుటుంబంలో ఒకరికే బీమా

- ఇందిరమ్మ కుటుంబ బీమా అందరికీ కాదు!
- ఒక్కో కుటుంబంలో ఒకరికే రూ.5 లక్షల జీవిత బీమా
- ఇంటి యజమాని లేదా సంపాదించే వ్యక్తికే అవకాశం
- ఇందిరమ్మ కుటుంబ బీమా మార్గదర్శకాలు విడుదల
- 18-59 ఏళ్ల వారికే ఇందిరమ్మ జీవిత బీమా

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాల్లో ఒక్కరికి మాత్రమే జీవిత బీమా కల్పించనున్నారు. బీమా పొందిన వ్యక్తి మరణిస్తే వారి - మిగతా 3లో

వరదలకు చెక్.. వ్యర్థాలతో విద్యుత్!

- రూ.20 వేల కోట్లతో పట్టణాల అభివృద్ధి!
- వాతావరణ మార్పులను తట్టుకునేలా నగరాల తీర్చిదిద్దకం
- పర్యావరణ పరిరక్షణ, వరద ముప్పు నివారణకు ప్రాధాన్యం
- విశ్వనగరాల దిశగా తెలంగాణ పట్టణాలు
- వరంగల్, హనుమకొండపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్

రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.20 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వాతావరణ మార్పులను తట్టుకునేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా పట్టణాలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పురపాలక శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు పురపాలక శాఖ రూ.20 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడుల బ్యాంకు, జర్మనీకి చెందిన కేఫ్‌డబ్ల్యూ బ్యాంకుతో పాటు దేశీయ ఆర్థిక సంస్థల సహకారంతో ప్రాజెక్టులను చేపట్టాలని యోచిస్తోంది. వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు, - మిగతా 3లో

గుడిసెల్లో జీవనం.. ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులట!....


- ఇల్లు కూలి కాలిపోయినా కనికరం లేదా..? 20 ఏళ్లుగా తండాలో ఉంటున్నా గుర్తింపు లేదా?.....
- ఇస్లావత్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై నిరుపేదల ఆవేదన.....
- కమిటీల నిర్ణయాలపై బాధితుల ప్రశ్నలు

సి కె న్యూస్ ప్రతినిధి తిరుమలాయపాలెం:

ఒకవైపు పూరి గుడిసె.. మరోవైపు పశువుల కొట్టం.కష్టాల మధ్య జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు అందని ద్రాక్షగా మారిందనే ఆవేదన ఇస్లావత్ తండాలో వ్యక్తమవుతోంది. గతంలో నివసించిన ఇల్లు కూలిపోయి, అగ్నిప్రమాదంలో కాలిపోవడంతో ప్రస్తుతం తల్లిగారి ఇంట్లో ఆశ్రయం పొందుతున్న కుటుంబానికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం లేదని బాధితులు వాపోతున్నారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుమారు 20 ఏళ్లుగా తండాలోనే స్థిర నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు రేషన్ కార్డు, ఆధార్ కార్డులు ఇతర ప్రాంతాల్లో ఉన్నాయనే కారణంతో స్థానికంగా ఇల్లు ఇవ్వలేమని కమిటీ సభ్యులు చెబుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సర్పంచి ఉన్న కానీ సర్పంచ్ మాటను కూడా జవదాటి మాజీ సర్పంచి మాటలే వేదంగా అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని అధికార పార్టీ అండదండలతో మాజీ సర్పంచ్ ఏకపక్ష - మిగతా 2లో...



- "నాయకుల ప్రచారమేనా.. ప్రజల సమస్యలపై దృష్టి ఏది?"
- "పింఛన్ల జాబితాలో అవకతవకల ఆరోపణలు.. సమగ్ర రీ-సర్వే ఎప్పుడు?"
- "అనర్హుల ఖాతాల్లోకి సంక్షేమ నిధులు.. అర్హుల చేతుల్లో పిటిషన్లు!"
- "విడాకుల ధ్రువీకరణ పత్రాలు లేకుండానే ఒంటరి మహిళల పింఛన్లు ఎలా మంజూరు అవుతున్నాయి?"
- "నకిలీ పత్రాలపై విచారణ చేపట్టాలి.. పాత పింఛన్లపై సమగ్ర పరిశీలన అవసరం"
- "ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతున్న ప్రజాప్రతినిధులు.. అర్హుల గోడు పట్టించుకునేదెవరు?"
- "ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోందా..? అధికార యంత్రాంగం స్పందించేదెప్పుడు?"
- "పాత పెన్షన్ దారులపై సమగ్ర సర్వే తప్పనిసరి బాధితుల ఆందోళన."



పెన్షన్ దరఖాస్తు పై మండల అధికారుల చేతివాటం

"అర్హులైన వారికి పెన్షన్ అందేనా..?"

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్": తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్ల పథకం లక్ష్యం నెరవేరుతోందా? నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయా? లేక అనర్హుల పేర్లతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతోందా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా ములుగు జిల్లాలో పాత పింఛన్ల జాబితాపై సమగ్ర పరిశీలన చేపట్టాలనే అర్హులు డిమాండ్ వినిపిస్తోంది.ఒకవైపు అర్హత ఉన్నప్పటికీ పింఛన్ మంజూరు కాక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితులు కనిపిస్తుంటే.. మరోవైపు పింఛన్ల జాబితాలో అనర్హులు ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పింఛన్ కోసం అర్హులు అధికారులకు దరఖాస్తులు, పిటిషన్లు సమర్పిస్తూ ఎదురుచూస్తుంటే, కొందరు అనర్హులు మాత్రం లబ్ధి పొందుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. - మిగతా 2లో...



అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

- విమానం క్యాబిన్ లోకి ఇరుముడి తీసుకువెళ్లొచ్చు!
- విమానాల్లో ఇరుముడికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి
- పరుసగా మూడో ఏడాది భక్తులకు వెసులుబాటు కల్పించిన కేంద్రం
- క్యాబిన్ బ్యాగేజీగా ఇరుముడి తీసుకెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్
- విమానాశ్రయాలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు

పల్లె ప్రగతి ఏమైంది?

- రేవంత్ సర్కారుపై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ పాలనలో పల్లె నుంచి పట్నం వరకు అభివృద్ధి కుంటుపడింది
- గ్రామ పంచాయతీల అభివృద్ధి వ్యయం తగ్గిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శ
- ఆర్బీఐ నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు





కల్తీ మద్యం మరణాలు ప్రమాదం కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం!

- బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- మణిపూర్‌లో విషాదం..
- 15 మంది మృతి, 150 మందికిపైగా ఆస్పత్రిలో చికిత్స
- బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి..
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఒక్కో కుటుంబంలో ఒకరికే బీమా

-మొదటిపేజీ తరువాయి

నామినీకి రూ.5 లక్షల బీమా సాయం అందించనున్నారు. ఇప్పటికే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న జీవిత బీమా, ఇతర బీమా పథకాలు యథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ పథకాల పరిధిలోకి రాని కుటుంబాలనే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు చేయాలని ఆదేశించింది.

ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యక్తికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఇంటి యజమాని లేదా కుటుంబాన్ని పోషించే సంపాదనపరుడిని బీమా పరిధిలోకి తీసుకుంటారు. నమోదు సమయంలో లబ్ధిదారుడి వయసు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలి. వయసు నిర్ధారణకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారు. ఆధార్‌లో పుట్టిన సంవత్సరం మాత్రమే నమోదై ఉంటే జులై 1వ తేదీని పుట్టిన తేదీగా పరిగణించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఆధార్‌లో పుట్టిన తేదీ తప్పుగా ఉంటే సరిచేసుకున్న తర్వాతే దరఖాస్తు చేసుకోవాలి.

లబ్ధిదారుడి హాజరు తప్పనిసరి

బీమా కోసం ప్రతిపాదించిన వ్యక్తి స్వయంగా శిబిరానికి హాజరై నామినీ వివరాలు అందించాలి. అనారోగ్యం లేదా దివ్యాంగత్వం కారణంగా హాజరు కాలేని పరిస్థితుల్లో క్యాంప్ ఇన్‌చార్జి వారి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేయాలి. ప్రత్యేక వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్ల ద్వారానే నమోదు ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. ఓటీపీ ఆధారంగా వివరాలను ధ్రువీకరించనున్నారు.

ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరి

దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, ఆహార భద్రత (రేషన్) కార్డు జిరాక్స్ ప్రతులను సమర్పించడంతో పాటు మొబైల్ నంబరు ఇవ్వాలి. రేషన్ కార్డులోని కుటుంబ సభ్యుల వివరాలను పౌరసరఫరాల శాఖ సమాచారం ఆధారంగా అధికారులు పరిశీలిస్తారు. దరఖాస్తుదారుడు నామినీ వివరాలను నమోదు చేయాలి. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలు ఉంటే రూ.5 లక్షల మొత్తాన్ని ఎవరికెంత చెల్లించాలో స్పష్టంగా



తెలియజేయాలి.

మైనర్ నామినీకి సంరక్షకుడు

నామినీ మైనర్ అయితే, అతని తరపున క్లెయిమ్ స్వీకరించేందుకు మేజర్ అయిన వ్యక్తి లేదా సంరక్షకుడి వివరాలను నమోదు చేయాలి. బీమా పొందిన వ్యక్తి కంటే ముందే నామినీ మరణించినా, నామినీని మార్చుకోవాలనుకున్నా నిబంధనల ప్రకారం మార్పులు చేసుకోవచ్చు.

ఏడాది పాటు బీమా రక్షణ

పాలసీ ప్రారంభమైన తేదీ నుంచి సంబంధిత పాలసీ సంవత్సరం ముగిసే వరకు బీమా కవరేజీ వర్తిస్తుంది. శిబిరాల నిర్వహణ నుంచి నమోదు ప్రక్రియ వరకు జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలి. అదనపు కలెక్టర్ లేదా ఇతర సీనియర్ అధికారిని జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమించాలి. ప్రతి మండలం, పురపాలక సంఘానికి జిల్లా స్థాయి అధికారిని సమన్వయ అధికారిగా నియమించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల పరిధిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు సమన్వయ బాధ్యతలు నిర్వహించాలి.

రేషన్ కార్డు నంబరే దరఖాస్తు సంఖ్య

దరఖాస్తుదారుడి రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు సంఖ్యగా, ప్రత్యేక గుర్తింపు నంబరుగా ఉపయోగించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జారీ చేసిన రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకే ఈ బీమా వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ధ్రువీకరణ ప్రక్రియను సంబంధిత స్వస్థల జిల్లాలో నిర్వహిస్తారు. ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుదారులు ముందుగా ఆ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది.

పెన్షన్ దరఖాస్తు పై మండల అధికారుల చేతివాటం.

- మొదటి పేజీ తరువాయి

ఒంటరి మహిళల పింఛన్ పథకం అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వివాహిత మహిళలు విడాకులు పొందిన సందర్భాల్లో సంబంధిత నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. అయితే అలాంటి ఆధారాలు లేకుండానే కొందరికి పింఛన్లు మంజూరవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భర్తతో కలిసి జీవిస్తూ, కుటుంబ ఆదాయం ఉన్నప్పటికీ ఒంటరి మహిళల పింఛన్ పొందుతున్నారనే ఫిర్యాదులు కూడా పరిశీలనకు రావాల్సిన అవసరం ఉంది. వీటిపై వాస్తవాలు వెలుగులోకి రావాలంటే అధికారుల సమగ్ర విచారణ తప్పనిసరి.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మండలస్థాయి అధికారుల పాత్ర కీలకం. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల అర్హతలను పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నమోదు చేయాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. అయితే సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం జరిగిందా? ధ్రువీకరణ పత్రాల పరిశీలన సక్రమంగా జరిగిందా? తప్పుడు సమాచారంతో పింఛన్లు మంజూరయ్యాయా? అనే అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది..ఏళ్ల తరబడి కొనసాగుతున్న పాత పింఛన్ల జాబితాపై సమగ్ర రీ-సర్వే నిర్వహించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. గతంలో అర్హతల ఆధారంగా పింఛన్లు పొందుతూ, ప్రస్తుతం ఆర్థికంగా స్థిరపడినవారు లేదా నిబంధనల ప్రకారం అర్హత కోల్పోయినవారు ఎవరైనా ఉన్నారా? మరణించిన లబ్ధిదారుల పేర్లపై చెల్లింపులు కొనసాగుతున్నాయా? తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఎవరైనా లబ్ధి పొందుతున్నారా? అనే అంశాలను పరిశీలించాల్సి ఉంది.

అదే సమయంలో నిజమైన అర్హులను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి వారికి న్యాయం చేయాలి. అనర్హులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.పింఛన్ల పంపిణీ సమయంలో ఫొటోలు, ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజాప్రతినిధులు, అదే పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న నిరుపేదల సమస్యలను కూడా పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పథకాల పంపిణీతో పాటు వాటి అమలులో పారదర్శకత, అర్హతల పరిశీలనపై కూడా నాయకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది..ప్రతి నెలా పింఛన్ల రూపంలో ప్రభుత్వ ఖజానా నుంచి భారీ మొత్తంలో నిధులు ఖర్చవుతున్నాయి. అలాంటి సమయంలో అనర్హులకు చెల్లింపులు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తే వాటిపై విచారణ చేపట్టడం ప్రభుత్వ బాధ్యత. అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే పథకాల అసలు లక్ష్యం కావాలి. అనర్హుల పేర్లతో నిధులు దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలి..ములుగు జిల్లాలో పాత పింఛన్లపై ప్రత్యేక బృందాలతో పారదర్శకమైన రీ-సర్వే నిర్వహించి,

ప్రతి లబ్ధిదారుడి అర్హతను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నకిలీ పత్రాల వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. అర్హత ఉన్నప్పటికీ పింఛన్ అందని నిరుపేదలకు తక్షణ న్యాయం చేయాలి..ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంలో చూపుతున్న చొరవ, పాత పింఛన్ల సమగ్ర పరిశీలనలోనూ కనిపించాల్సిన అవసరం ఉంది. అర్హుల కళ్లలో ఆనందం నింపాల్సిన సంక్షేమ పథకాలు అక్రమాలకు వేదిక కాకూడదు. పాత పింఛన్లపై రీ-సర్వే ఎప్పుడు చేపడతారు? అనర్హుల ఏరివేత ఎప్పుడు జరుగుతుంది? అర్హుల నిరీక్షణకు ముగింపు ఎప్పుడు? అన్న ప్రశ్నలకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అంటూ ప్రజాభిప్రాయం.

గుడిసెల్లో జీవనం.. ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులట!....

- మొదటి పేజీ తరువాయి

నిర్ణయాలతోఇందిరమ్మ కమిటీలను తన గుప్పట్లో పెట్టుకుని ఇష్టం వచ్చిన రీతిలో తనకు అనుకూలంగా ఉన్నవారికిస్తున్నారని బాధితులు ప్రారంభిస్తున్నాను.

స్థానికంగా నివసిస్తున్న తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా పత్రాల ఆధారంగా అనర్హులుగా చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

గుడిసెల్లో ఉంటే అర్హత లేదా?....

ఒకవైపు పూరి గుడిసెలో కుటుంబ నివాసం, మరోవైపు పశువుల కొట్టం.. ఇలాంటి దుస్థితిలో ఉన్నా ఇందిరమ్మ ఇంటికి అర్హత లేదని చెప్పడం తమను కలచివేస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన నిరుపేదల కోసమే కాదా? అర్హత పొందాలంటే ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పెద్దపెద్ద భవనాలు ఉండాలా? గుడిసెల్లో జీవించే పేదలకు ఇళ్లు ఇవ్వరా? అంటూ నిలదీస్తున్నారు.

కమిటీలదే తుది నిర్ణయమా?....

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో కమిటీలు చెప్పిందే తుది నిర్ణయమని అధికారులు చెబుతున్నారని, అధికారులు చెప్పిందే తుది నిర్ణయమని కమిటీ సభ్యులు అంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో తమ సమస్యను వినే దిక్కు లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానానికి మధ్య వ్యత్యాసం కనిపిస్తోందని అంటున్నారు.

శీనన్నా.. మా పరిస్థితి చూడవా?....

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని చెబుతుండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని బాధితులు గుర్తుచేస్తున్నారు. కానీ ఇక్కడ మాజీ సర్పంచ్ గా ఉంటూ అధికారాన్ని చేతులో పట్టుకొని గ్రామాన్ని ఇష్టారాజ్యంగా పరిపాలిస్తున్నాడని తాను చెప్పిందే వేదమని ఆమె చెప్పిన వాళ్ళకి ఇందిరమ్మ ఇప్పిస్తామని ఎవరైతే తన మాట వినరో వారికి ఇందిరమ్మ ఎన్ని ఇవ్వమని బాధితులు ఆరోదిస్తున్నారు మాజీ సర్పంచిగా గతంలో పనిచేసిన నాయకుడు ఇప్పుడు తన ఆధిపత్యాన్ని ఇంకా కొనసాగిస్తున్నాడని గ్రామంలో అధికారులను తన గుప్పెట్లో పెట్టుకుని నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇవ్వకుండా కానీ అనర్హులంటూ పట్టిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అలాంటప్పుడు తమలాంటి నిరుపేద కుటుంబాలకు ఎందుకు న్యాయం జరగడం లేదని ప్రశ్నిస్తున్నారు.

తమ నివాస పరిస్థితులను స్వయంగా పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరుతున్నారు. రాజకీయాలు, వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా నిజమైన నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి..

అర్హతలను పునఃపరిశీలించాలి!

ఇస్లావత్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. బాధిత కుటుంబాల నివాస పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు, స్థానిక నివాస వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతలను పారదర్శకంగా పునఃపరిశీలించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకం నిజమైన నిరుపేదలకు చేరినప్పుడే దాని లక్ష్యం నెరవేరుతుంది. గుడిసెల్లో బతుకుతున్న పేదల కన్నీళ్లు తుడిచే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది.

వరదలకు చెక్.. వ్యర్థాలతో విద్యుత్!

-మొదటిపేజీ తరువాయి

వరంగల్ కోట కందకం పునరుద్ధరణ ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. హనుమకొండలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి అంశాన్ని కూడా సమీక్షించారు. రాష్ట్రంలో మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించుకునేందుకు ప్రత్యేక విధానం రూపొందిస్తున్నారు.

పరిశ్రమలకు శుద్ధి చేసిన నీరు

శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలకు, ముఖ్యంగా టెక్స్‌టైల్ పార్కులకు వినియోగించడం ద్వారా మంచినీటి వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చని అధికారులు వివరించారు. పట్టణాల్లో తాగునీటి సరఫరా, నీటి శుద్ధి, పంపిణీ వ్యవస్థల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడంపైనా చర్చించారు.

వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి

వరంగల్ మెగా సిటీ ఎకనామిక్ రీజియన్ పరిధిలో వ్యర్థాల నుంచి 10 నుంచి 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుపై సమీక్షించారు. బయో సీఎన్‌జీ ఉత్పత్తి, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుపైనా చర్చించారు.

వరద ముప్పు నివారణే లక్ష్యం

ఈ ప్రాజెక్టుల ద్వారా పట్టణాల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం, వరద ముప్పును నివారించడం, పురపాలక సంస్థల నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్, పురపాలక శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత భారత్.. 2029 లక్ష్యం!



దేశానికి యువతే అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పంజాబ్‌లో డ్రగ్స్ సమస్య తీవ్ర ప్రభావం చూపిందని, ప్రస్తుతం హైదరాబాద్‌లోనూ మాదకద్రవ్యాల చలామణి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత మత్తులో తాము ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. యువతను ఈ ముప్పు నుంచి కాపాడేందుకు మేధావులు, ఐటీ నిపుణులు, యువత డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'డ్రగ్ ఫ్రీ ఇండియా' మెగా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కంపెనీల్లో డ్రగ్స్ తయారీ.. ఇళ్లపై గంజాయి సాగు

హైదరాబాద్‌లో మూతపడిన కొన్ని కంపెనీల్లో డ్రగ్స్ తయారు చేస్తున్నారని, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పులపైనే గంజాయి మొక్కలు పెంచుతున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 2029 నాటికి దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు.

విదేశీ శక్తుల కుట్ర : రాంచందర్‌రావు

దేశ భవిష్యత్తు బాగుండాలంటే యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. దేశ యువతను నాశనం చేసేందుకు విదేశీ శక్తులు కుట్ర చేస్తున్నాయని, అందులో భాగంగా సరిహద్దు ప్రాంతాల్లోని యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మారుస్తున్నాయని ఆరోపించారు.

డ్రగ్స్ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

డ్రగ్స్ సరఫరా వెనుక విదేశీ శక్తుల హస్తం ఉందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మాదకద్రవ్యాల నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్' లక్ష్య సాధనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన డ్రగ్స్ కేసులు, అరెస్టుల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్, జయప్రకాశ్ నారాయణ, గరికపాటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి ఏమైంది?



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి పథంలో సాగిన గ్రామాలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కొరతతో వెనుకబడుతున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చేసిన పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది. తన వాదనకు మద్దతుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన 'ఫైనాన్సెస్ ఆఫ్ పంచాయతీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్స్' నివేదికను కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణ గ్రామ పంచాయతీలు 2022-23 ఆర్థిక సంవత్సరంలో సగటున రూ. 16.59 లక్షలు ఖర్చు చేయగా, 2024-25లో ఆ మొత్తం రూ. 6.24 లక్షలకు తగ్గిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి వ్యయం గణనీయంగా పడిపోయిందని విమర్శించారు.

నిధులు ఎటు వెళ్తున్నాయి?

ప్రజలు చెల్లించే పన్నులు, ప్రభుత్వం తీసుకొస్తున్న అప్పుల ద్వారా సమకూరుతున్న నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. నిధులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు కాకపోతే ప్రజలకు ప్రయోజనం ఏమిటని నిలదీశారు.

కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

రేవంత్‌రెడ్డి పాలనలో పల్లె నుంచి పట్నం వరకు అభివృద్ధి కనిపించడం లేదని, విధ్వంసమే జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. గతంలో తెలంగాణ ఎలా ఉండేది, ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని తన పోస్టులో పేర్కొన్నారు.

ఇందిరమ్మ చేయూత -- ఆసరా పింఛన్ల పంపిణీ
ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు చేరాలి

సర్పంచ్ రామంజి గౌడ్ సూర్యాపేట జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుల



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న రాయినిగూడెం గ్రామంలో ఈ ఆసరా పింఛన్ల కార్యక్రమం జరిగింది
గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతుంది ఇందులో భాగంగా రాయినిగూడెం గ్రామానికి నూతనంగా మంజూరైన పింఛన్ల పత్రాలను గ్రామస్థాయిలో లబ్ధిదారులకు సర్పంచ్ రామాంజి గౌడ్ అందజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రత పింఛన్ల ద్వారా వృద్ధులు వితంతువులు దివాంగులు ఒంటరి మహిళలు గీతా కార్మికులు చేనేత కార్మికులు తదితర అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక బద్రత కల్పిస్తుంది ప్రతి నెల పించల రూపంలో ఆర్థిక సాయం అందిస్తూ
వృద్ధులకు జీవన భరోసా
వితంతువులకు ఆర్థిక అండ
దివాంగులకు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం
నిరుపేద కుటుంబాలకు సామాజిక భద్రత ప్రజా సంక్షేమ లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే ధ్యేయం
సంక్షేమమే –సామాజిక భద్రత –ప్రజాసేవ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అందిస్తున్న చేయూతకు నిదర్శనం ఈ పీంఛన్ల ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాగరాజు మాజీ ఎంపిటిసి బల్దార్ సందీప్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంబయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు గుండు నరేష్ కార్యదర్శి సునీత గుండు కాశయ్య గుండు సైదులు గుండు సురేష్ గుండు శ్రీను గుండు వీరస్వామి గుండు నాగేశ్వరావు కట్టుకోల అంజయ్య కొండ వెంకన్న గుండు సీతయ్య గుండు అంజయ్య మామిడి కృష్ణ వీరబాబు వెంకన్న సైదులు కడప చంద్రకళ మేరమ్మ నాగమణి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కూలీల నడుమ
సాదియా మొహక్ జన్మదిన వేడుకలు,

- జనమైత్రి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్



గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల కేంద్రంలో ఉన్న గారకుంట తండ గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీల నడుమ జన మైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఏకైక కుమార్తె అయిన సాదియా మోహక్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఉపాధి హామీ కూలీల నడుమ నిర్వహించడం జరిగింది జన మైత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో నిరాశ్రయులకు అభాగ్యులకు అండగా ఉంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న మునీర్ అహ్మద్ షరీఫ్ కుమార్తె జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జనమైత్రి ఫౌండేషన్ జిల్లా నాయకులు నరేందర్ నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ బొబ్బ వెంకట్ రెడ్డి సభ్యులు బచ్చలకూరి కోటయ్య ఉపాధి హామీ కూలీలు నెహ్రూ నాయక్ నాగ నాయక్ దీప్లా నాయక్ జానకి రామ్ రెడ్డి గురుస్వామి బాలకృష్ణ చాంప్లా నాయక్ మహిళలు పార్వతి కాంతి ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

ప్రమాదంలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న
వ్యక్తిని కాపాడిన చింతకాని రైల్వే సిబ్బంది

- మానవత్వమే ముందుగా.. విధి నిర్వహణలోనే మరో ప్రాణానికి రక్షణ
- ప్రయాణికులను గమ్యానికి చేర్చడమే కాదు.
- ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన రైల్వే సిబ్బంది.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని: రైల్వే సిబ్బంది అప్రమత్తత ఓ నిండు ప్రాణాన్ని కాపాడింది. విధి నిర్వహణలో భాగంగా రైల్వే ట్రాక్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది మానవత్వాన్ని చాటుతూ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు.



శనివారం 21-11-2026 న వరంగల్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న రైలులో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి 35 కిందపడి తలకు తీవ్ర గాయాలై ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితిని చింతకాని రైల్వే సిబ్బంది గుర్తించారు. వెంటనే స్పందించిన సిబ్బంది రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో పాటు అత్యవసర సేవలైన 108కు సమాచారం అందించారు. క్షతగాత్రుడికి సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టి ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడేలా కీలకంగా వ్యవహరించారు.
రైల్వేలో విధులు అంటే కేవలం ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం మాత్రమే కాదు.. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు క్షణాల్లో స్పందించి ప్రాణాలను కాపాడటం కూడా తమ బాధ్యతేనని చింతకాని రైల్వే సిబ్బంది మరోసారి చాటిచెప్పారు. నిత్యం రైల్వే ట్రాక్‌లపై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది.. ప్రమాదాల ముప్పు పొంచి ఉన్నప్పటికీ అప్రమత్తతతో వ్యవహరిస్తూ అనేక సందర్భాల్లో ప్రయాణికులకు, ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఈ ఘటనలోనూ తమ విధి నిర్వహణకు మానవత్వాన్ని జోడించి ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు చూపిన చొరవపై స్థానికులు, ప్రయాణికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



- చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ కుటుంబ బీమాతో నిరుపేదలకు ఆర్థిక భరోసా
- బజార్‌హత్నూర్‌లో ఘనంగా నూతన పెన్షన్ మంజూరు పత్రాలు, కుటుంబ బీమా పత్రాల పంపిణీ కార్యక్రమం
- ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సికె న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్
ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు అండగా నిలిచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేయూత ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.బోథ్ నియోజకవర్గంలోని బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఈ పథకం నిరుపేద కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలుస్తుందని అన్నారు.
స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, వెనుకబడిన బోథ్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నియోజకవర్గంలో కొత్తగా అర్హులైన వారికి చేయూత పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. పెన్షన్ల ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన నిరుపేదలకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన ప్రతి కుటుంబం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక నమోదు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 14,579 నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఇందులో బోథ్ నియోజకవర్గ పరిధిలో సుమారు 6 వేల పెన్షన్లు, బజార్‌హత్నూర్ మండలంలో 600కు పైగా పెన్షన్లు ఉన్నాయని వివరించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన పూర్తి చేసి అర్హులైన వారికి పెన్షన్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ఈ నెలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియ పూర్తయిన వారికి వచ్చే నెల నుంచి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ ప్రారంభమైన ఒక్క రోజులోనే జిల్లావ్యాప్తంగా 80 ప్రత్యేక శిబిరాల ద్వారా 5,536 కుటుంబాలను నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నెల రోజుల్లోగా అర్హులైన కుటుంబాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు కుటుంబ సభ్యులు ఓటరు గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్‌తో గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలకు హాజరైతే సరిపోతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల బీమా ఆర్థిక సహాయం అందించే ఈ పథకంలో అర్హులైన ప్రతి కుటుంబం నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.
అనంతరం ముఖ్య అతిథులు పలువురు లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పరచ సాయన్న, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో మహేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెల్లో జీవనం.. ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులట!....

ఇల్లు కూలి కాలిపోయినా కనికరం లేదా..? 20 ఏళ్లుగా తండాలో ఉంటున్నా గుర్తింపు లేదా?.....
ఇస్లావత్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై నిరుపేదల ఆవేదన.....
కమిటీల నిర్ణయాలపై బాధితుల ప్రశ్నలు

సి కె న్యూస్ ప్రతినిధి తిరుమలాయపాలెం: ఒకవైపు పూరి గుడిసె.. మరోవైపు పశువుల కొట్టం.కష్టాల మధ్య జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందని ద్రాక్షగా మారిందనే ఆవేదన ఇస్లావత్ తండాలో వ్యక్తమవుతోంది. గతంలో నివసించిన ఇల్లు కూలిపోయి, అగ్నిప్రమాదంలో కాలిపోవడంతో ప్రస్తుతం తల్లిగారి ఇంట్లో ఆశ్రయం పొందుతున్న కుటుంబానికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం లేదని బాధితులు వాపోతున్నారు.
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుమారు 20 ఏళ్లుగా తండాలోనే స్థిర నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు రేషన్ కార్డు, ఆధార్ కార్డులు ఇతర ప్రాంతాల్లో ఉన్నాయనే కారణంతో స్థానికంగా ఇల్లు ఇవ్వలేమని కమిటీ సభ్యులు చెబుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సర్పంచి ఉన్న కానీ సర్పంచ్ మాటను కూడా జవదాటి మాజీ సర్పంచి మాటలే వేదంగా అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని అధికార పార్టీ అండదండలతో మాజీ సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలతోఇందిరమ్మ కమిటీలను తన గుప్పట్లో పెట్టుకుని ఇష్టం వచ్చిన రీతిలో తనకు అనుకూలంగా ఉన్నవారికిస్తున్నారని బాధితులు ప్రారంభిస్తున్నాను.
స్థానికంగా నివసిస్తున్న తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా పత్రాల ఆధారంగా అనర్హులుగా చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

గుడిసెల్లో ఉంటే అర్హత లేదా?....

ఒకవైపు పూరి గుడిసెలో కుటుంబ నివాసం, మరోవైపు పశువుల కొట్టం.. ఇలాంటి దుస్థితిలో ఉన్నా ఇందిరమ్మ ఇంటికి అర్హత లేదని చెప్పడం తమను కలచివేస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన నిరుపేదల కోసమే కాదా? అర్హత పొందాలంటే ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పెద్దపెద్ద భవనాలు ఉండాలా? గుడిసెల్లో జీవించే పేదలకు ఇళ్లు ఇవ్వరా? అంటూ నిలదీస్తున్నారు.

కమిటీలదే తుది నిర్ణయమా?....

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో కమిటీలు చెప్పిందే తుది నిర్ణయమని అధికారులు చెబుతున్నారని, అధికారులు చెప్పిందే తుది నిర్ణయమని కమిటీ సభ్యులు అంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో తమ సమస్యను వినే దిక్కు లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానానికి మధ్య వ్యత్యాసం కనిపిస్తోందని అంటున్నారు.

శీనన్నా.. మా పరిస్థితి చూడవా?....

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని చెబుతుండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని బాధితులు గుర్తుచేస్తున్నారు. కానీ ఇక్కడ మాజీ సర్పంచ్ గా ఉంటూ అధికారాన్ని చేతులో పట్టుకొని గ్రామాన్ని ఇష్టారాజ్యంగా పరిపాలిస్తున్నాడని తాను చెప్పిందే వేదమని ఆమె చెప్పిన వాళ్ళకి ఇందిరమ్మ ఇప్పిస్తామని ఎవరైతే తన మాట వినరో వారికి ఇందిరమ్మ ఎన్ని ఇవ్వమని బాధితులు ఆరోదిస్తున్నారు మాజీ సర్పంచిగా గతంలో పనిచేసిన నాయకుడు ఇప్పుడు తన ఆధిపత్యాన్ని ఇంకా కొనసాగిస్తున్నాడని గ్రామంలో అధికారులను తన గుప్పెట్లో పెట్టుకుని నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇవ్వకుండా కానీ అనర్హులంటూ పట్టిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అలాంటప్పుడు తమలాంటి నిరుపేద కుటుంబాలకు ఎందుకు న్యాయం జరగడం లేదని ప్రశ్నిస్తున్నారు.తమ నివాస పరిస్థితులను స్వయంగా పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరుతున్నారు. రాజకీయాలు, వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా నిజమైన నిరుపేదలను గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి..

అర్హతలను పునఃపరిశీలించాలి!
ఇస్లావత్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. బాధిత కుటుంబాల నివాస పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు, స్థానిక నివాస వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతలను పారదర్శకంగా పునఃపరిశీలించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకం నిజమైన నిరుపేదలకు చేరినప్పుడే దాని లక్ష్యం నెరవేరుతుంది. గుడిసెల్లో బతుకుతున్న పేదల కన్నీళ్లు తుడిచే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది.







గంటల రాజయ్య దశ దిశ కార్యక్రమంలో
పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మండల పరిధిలో రామకృష్ణాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన కీ.శే. గంటల రాజయ్య వర్ధంతి కార్యక్రమంలో చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను, జ్ఞాపకాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అంబటి శాంతయ్య, గడ్డం విజయ్, తదితరులు పాల్గొన్నారు.

చెకుముఖి పోటీల్లో సత్తా చాటిన ఏన్కూరు విద్యార్థులు

మండలస్థాయి పరీక్షలో విజేతలుగా నిలిచిన పలు పాఠశాలలు



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు నవంబర్ 21 2026: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి మండలస్థాయి పరీక్షను శనివారం ఏన్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను వరుసగా జెడ్పీహెచ్ఎస్ ఏన్కూరు, జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ఏన్కూరు, జెడ్పీహెచ్ఎస్ తిమ్మారావుపేట పాఠశాలలు సాధించాయి. రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ స్థానాన్ని టీజీఆర్ఎస్ అండ్ జేసీ బాలుర పాఠశాల (ఎస్ఎఫ్ఆర్), ద్వితీయ స్థానాన్ని కేజీబీవీ ఏన్కూరు పాఠశాల సాధించాయి. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడంతో పాటు, నిత్యజీవితంలో విజ్ఞానశాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, పుల్లయ్య, శివకుమార్, నిర్మల, తులసి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా పాత స్నేహితులు

- ఫిరోజ్ ఖాన్ వైద్య చికిత్సకు రూ.1.30 లక్షల ఆర్థిక సాయం
- 1997--98 ఎస్ఎస్సీ బ్యాచ్ మానవతా దృక్పథం
- స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని కొల్లాపూర్ చైతన్య హైస్కూల్ 1997--98 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు చాటిచెప్పారు. గతంలో ఫెర్రోజ్ బ్రెడ్ కంపెనీ యజమానిగా ఉన్న తమ ఆత్మీయ మిత్రుడు ఫిరోజ్ ఖాన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న స్నేహితులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. తమ గురువు తిరుపతి రెడ్డి సూచన మేరకు మిత్రుడు ఫిరోజ్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న 1997--98 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులందరూ ఒకటిగా నిలిచారు. 'మిత్రమా.. నీకు మేమున్నాం' నీ కష్టంలో నీకు తోడుగా ఉంటాం.. నీ స్నేహబంధాన్ని ఎప్పటికీ వదులుకోం' అంటూ భరోసా కల్పించారు. ఈ క్రమంలో తమ వంతు సహాయంగా రూ.1,30,000 (ఒక లక్ష ముప్పై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, మానసిక ధైర్యాన్ని అందిస్తూ ఫిరోజ్ ఖాన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్నేహానికి కులమతాలు, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేదు! చదువుకునే రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం ఎన్నేళ్లు గడిచినా చెక్కుచెదరదని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. ఒకప్పుడు పాఠశాలలో కలిసి చదువుకున్న మిత్రులు నేడు ఎక్కడెక్కడో స్థిరపడినా, తమలో ఒకరు కష్టాల్లో ఉన్నారని తెలిసిన వెంటనే స్పందించడం అభినందనీయం. ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, అది మానవత్వానికి ప్రతి రూపమని పలువురు పేర్కొంటున్నారు. ఫిరోజ్ ఖాన్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని తిరిగి సాధారణ జీవితం గడపాలని, మిత్రులందరితో కలిసి మునుపటిలా ఆనందంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఫిరోజ్ ఖాన్ కుటుంబ సభ్యులు మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ ఆపద సమయంలో స్పందించి, మిత్రుడికి ఆర్థిక సహాయం అందించిన చైతన్య హైస్కూల్ కొల్లాపూర్ 1997--98 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. స్నేహం అంటే కలిసి నవ్వడమే కాదు.. కష్టాల్లో ఉన్నప్పుడు కన్నీరు తుడిచి, చేయూత నివ్వడం కూడా! రూ.1.30 లక్షల సహాయం కంటే.. 'నీకు మేమున్నాం' అనే మిత్రుల భరోసానే ఫిరోజ్ ఖాన్‌కు కొండంత ధైర్యం. చైతన్య హైస్కూల్ ఎస్ఎస్సీ బ్యాచ్ 1997--98, కొల్లాపూర్ మిత్రబృందం.

వేసంగి వరి సాగు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకుల బృందం



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 535 అడుగుల నీరు ఉన్నందున వేసంగి సాగుకు సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలి.ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా కాకున్నా
రోజుకు 12 గంటల వ్యవసాయ విద్యుత్తును ఇవ్వాలి
రాష్ట్ర ప్రభుత్వం వేసంగి పంట వేయకుండా క్రాఫ్ హాలిడే ని ప్రకటించి,
రైతుల జీవనభృతికి ఎకరాకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలి.సిపిఐ డిమాండ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో వరి పంట తప్ప మరే ఇతర ఆరుతడి పంటలు పండనందున, రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో వరి పంటను సాగు చేస్తున్నారని, ఈ వేసంగి సీజన్ లో కూడా ఇప్పటికే సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారని,
వేసిన పంటలను కాపాడటానికి సాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడం ప్రభుత్వానికి తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ స్రవంతి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
రైతులకు సంబంధించిన విషయాలలో నిర్ణయం తీసుకోవడంలో ప్రభుత్వం అలసత్వం చూపుతోందని, వేసంగి వరి సాగు విషయంలో కూడా ప్రభుత్వం ఇంతవరకు స్పష్టమైన ప్రవర్తన చేయనందున సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేస్తున్నారని,రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 535 అడుగుల నీరు ఉన్నందున,
సాగర్ ఎడమ కాలువకు వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తున్న గా స్పష్టమైన ప్రకటన చేసి రైతులలో నెలకొన్న గందరగోళాన్ని తీర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 24 గంటలు కరెంటు కాకుండా కనీసం 12 గంటల కరెంటు అయినా వ్యవసాయానికి ఇస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన కోరారు.రైతులకు వ్యవసాయమే జీవనాధారం అని వ్యవసాయం లేకుండా రైతులు బ్రతకలేరని ఆర్థికంగా కూడా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని,
వ్యవసాయం చేస్తేనే ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతుల కుటుంబాల జీవనం నడుస్తున్నదని,
ప్రభుత్వం రైతుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉంటే, కరెంట్ ఇవ్వలేని పరిస్థితి ఉంటే,
ముందుగానే క్రాఫ్ హాలిడే ను ప్రకటించి రైతులకు ఎకరాకు కనీసం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇచ్చి రైతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి,యడ్ల అంజిరెడ్డి, పంగ గోవిందు,ప్రతాని సైదులు, జొన్నలగడ్డ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు

రూ. 5 లక్షల ఎల్ఓసి అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సికె.న్యూస్. తాంసి తాంసి మండలంలోని పాలోది గ్రామానికి చెందిన ఆడెపు నర్సింగ్ గారికి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం కొరకు రూ. 5,00,000/- విలువ గల ఎల్ఓసి ను శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. అనారోగ్యంతో ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందితే వారు బిల్లులను బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందిస్తే సీఎంఆర్ఎఫ్ నుండి ఆదుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ ఉన్నారు

విద్యార్థులు చదువుతో పాటు వివిధ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటు కోవాలి.

స్వచ్ఛమైన ఓటరు జాబితా, ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.
జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

అనకాపల్లి,సికె.న్యూస్. నవంబర్ 21: నవంబర్ 18 న అనకాపల్లి జిల్లా గవరపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్నికల పై అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. వ్యాసరచన పోటీలలో స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు ప్రాముఖ్యత అనే అంశాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలపడం జరిగిందన్నారు. క్విజ్ పోటీలలో ఓటరు జాబితా తయారీ, ఎన్నికల నిర్వహణ, విపత్తుల పై అవగాహన, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ వంటి అంశాల పై ప్రశ్నలు అడిగినట్లు పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. స్వచ్ఛ మైన ఓటరు జాబితా ఎన్నికల పారదర్శకతకు, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ పై అవగాహన పెంపొందించు కోవాలని, భవిష్యత్తులో బాధ్యతాయుత మైన పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు, డిఈఓ జిజిఎస్ నాగేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- "పోలీస్ స్టేషన్ నిర్వహణలో నిరంతర అప్రమత్తత, పారదర్శకత పాటించాలి.!"
- "రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి."
- "ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్"



"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్."ములుగు జిల్లా పోలీస్ శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఐపీఎస్ శనివారం ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు.స్టేషన్ పరిసరాలు, ఆవరణలో పరిశుభ్రత, వివిధ రికార్డుల నిర్వహణ, కేసులకు సంబంధించిన ఫైళ్లు, ఇతర ముఖ్యమైన రిజిస్టర్లను ఎస్పీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్రతి రికార్డును క్రమపద్ధతిలో, పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టపరిధిలో సత్వర పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్ విధుల్లో నిరంతర అప్రమత్తత, క్రమశిక్షణ, పారదర్శకత ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు...ఈ ఆకస్మిక తనిఖీలో ఏటూరునాగారం ఏఎస్పీ మానస్ భట్ ఐపీఎస్, డీసీఆర్‌బీ డీఎస్పీ కిషోర్ కుమార్, సీఐ సూర్యప్రకాశ్, ఎస్ఐ మహేష్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాది మొహీద్ పటేల్



నవంబర్ (21) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి. హైదరాబాద్: జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్‌ను ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ శనివారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చేతికి శస్త్రచికిత్స చేయించుకున్న ఎంపీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ భేటీ ఆప్యాయంగా సాగింది.

క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యలను అధ్యయనం చేయాలి: కలెక్టర్ రాజర్షి షా



అటవీ హక్కుల పట్టాలు, గిరిజనుల గృహ నిర్మాణాలు, సాగునీటి వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి
22 నుంచి 25 వరకు గ్రామీణ ప్రాంతాల్లో.. 26 నుంచి 28 వరకు పట్టణ ప్రాంతాల్లో శిక్షణ సివిల్ సర్వీస్ అధికారుల పర్యటనలు

సికె.న్యూస్. ప్రతినిధి . అదిలాబాద్ :ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజల జీవన పరిస్థితులు, స్థానిక సమస్యలపై క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శిక్షణ సివిల్ సర్వీస్ అధికారులకు సూచించారు.2026 ఆలిండియా సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సులో భాగంగా ఈ నెల 22 నుంచి 25 వరకు గ్రామీణ ప్రాంతాల్లో, 26 నుంచి 28 వరకు ఆదిలాబాద్ పట్టణంలో పర్యటనలు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలు, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకోవాలన్నారు. జిల్లాలో విస్తారంగా ఉన్న అటవీ ప్రాంతాల నేపథ్యంలో అటవీ హక్కుల చట్టం అమలు, గిరిజనులకు మంజూరైన పట్టాలు, పీవీటీజీ, కోలాం, తోటి కుటుంబాల గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించాలని సూచించారు.అలాగే చెరువులు, సాగునీటి వనరులు, రైతులు సాగు చేస్తున్న పంటలు, వారి ఆదాయ మార్గాలపై అధ్యయనం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వైద్య కేంద్రాలు, అంగన్‌వాడీలను సందర్శించి విద్య, వైద్య, పోషకాహార సేవల పనితీరును పరిశీలించాలని తెలిపారు.పట్టణ పర్యటనల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. పర్యటనల అనంతరం సమీక్ష నిర్వహించి అధికారుల అనుభవాలు, పరిశీలనలను తెలుసుకుంటామని తెలిపారు. శిక్షణ అధికారులకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరిస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ రవీందర్, డీపీఓ రమేష్, డీఈఓ మడావి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజలింగు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ. డి ఎస్సి కార్పొరేషన్ జిల్లా అధికారి & జెడ్పి సీఓ ఇన్చార్జ్ ఎమ్మెల్యే ని సన్మానించారు..



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ని ఈ డి ఎస్ సి కార్పొరేషన్ జిల్లా అధికారి అండ్ & జెడ్పిసిఓ ఇన్చార్జిగా నాగేంద్ర బాధ్యతలు స్వీకరి సందర్భంగా ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో అనంత ఫంక్షన్ హాల్ నందు పూడూర్ పాండు వాళ్ళ అన్న ప్రభాకర్ (రంగారెడ్డి) వెడ్స్ స్వప్న ప్రియ వివాహ వేడుకలు లో నూతన వధూవరులను ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి అక్షంత వేసి ఆశీర్వదించారు. దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలతో కళకళలాడాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే వెంటనే జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు అజయ్, నరేందర్ రెడ్డి, పూడూర్ శ్యామ్, కేశవ్ రెడ్డి, ధర్మనాయుడు శంకర్, నారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది వైభవానికి శాంతినగర్ హైస్కూల్ ముస్తాబు.

- వందేళ్ల విద్యా ప్రస్థానానికి ఘనమైన వేడుకలు..
- పూర్వ విద్యార్థులు, గురువుల ఆత్మీయ సమ్మేళనానికి సర్వం సిద్ధం.



సికె న్యూస్ ప్రతినిధి :ఖమ్మం నగరంలోని శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (+వీఎూ/+ఎూ) వందేళ్ల విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబవుతోంది. 1927లో ప్రారంభమైన ఈ విద్యాలయం 2026 –27 విద్యా సంవత్సరం నాటికి వంద సంవత్సరాల మైలురాయిని చేరుకోవడం విశేషం. ఎన్నో తరాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా తీర్చిదిద్దిన ఈ పాఠశాల చరిత్రలో శతాబ్ది వేడుకలు చిరస్మరణీయ ఘట్టంగా నిలవనున్నాయి.ఈ సందర్భంగా ఈ నెల 29వ తేదీ ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం, గతంలో విద్యాబోధన చేసిన గురువులను సాదరంగా ఆహ్వానించి సత్కరించడం, పాఠశాల వందేళ్ల ప్రస్థానాన్ని స్మరించుకోవడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక, పూర్వ మరియు ప్రస్తుత ఉపాధ్యాయులకు ఘన సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను గౌరవ అతిథులుగా ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.వందేళ్ల విద్యా ప్రస్థానం అంటే కేవలం ఒక పాఠశాల చరిత్ర మాత్రమే కాదు, వేలాది మంది విద్యార్థుల బాల్య జ్ఞాపకాలు, గురువుల త్యాగాలు, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యా బోధనకు నిలువెత్తు నిదర్శనం. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో చదువుకున్న స్నేహితులు, నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారు మళ్లీ కలుసుకునే అరుదైన అవకాశం ఈ శతాబ్ది వేడుకలు కల్పించనున్నాయి.ఈ చారిత్రాత్మక వేడుకలను విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ , జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ , మున్సిపల్ కమిషనర్ జిల్లా విద్యాశాఖ అధికారి , పూర్వ / ప్రస్తుత ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొంటున్నారు అని, శాంతి నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపా బాలానందం, పూర్వ విద్యార్థి కొప్పుల నరేశ్, కుంచకర్ర నగేశ్, పాస్యం బ్రహ్మారెడ్డి, భోగా గిరి, పుల్లఖండం రామకృష్ణ, రాఘవాచార్యులు, శ్రీగాధ శ్రీనివాస్‌లతో పాటు పలువురు విద్యార్థులు, డీ. నాగభూషణం, రాములు, బొమ్మిసెట్టి శ్రీనివాస్, కే. రాంబాబు, ఏ. ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్‌లో తెలంగాణ షట్లర్ల సత్తా

- బాయ్స్ సింగిల్స్‌లో జ్ఞాన దత్తుకు జాతీయ టైటిల్
- అఖిల్ రెడ్డికి రన్నరప్.. మిక్స్‌డ్ డబుల్స్‌లో శౌర్య కిరణ్--కీర్తి మంచాలకు కాంస్యం



సికె న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి, నవంబర్ 21: జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026లో తెలంగాణ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారు. సిక్కింలో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ జాతీయ స్థాయి టోర్నమెంట్ శనివారం (21వ తేదీ) ముగిసింది. ఈ పోటీల్లో తెలంగాణ షట్లర్లు పలు విభాగాల్లో సత్తా చాటారు. బాయ్స్ సింగిల్స్ విభాగంలో తెలంగాణకు చెందిన జ్ఞాన దత్తు అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థులను అధిగమించి విజేతగా నిలిచి జాతీయ జూనియర్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇదే విభాగంలో మరో తెలంగాణ క్రీడాకారుడు అఖిల్ రెడ్డి ఫైనల్ వరకు చేరుకుని రన్నరప్‌గా నిలిచాడు. ఒకే విభాగంలో తెలంగాణకు చెందిన ఇద్దరు క్రీడాకారులు విజేత, రన్నరప్ స్థానాలను సాధించడం విశేషం.
మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో శౌర్య కిరణ్--కీర్తి మంచాల జోడీ అద్భుత సమన్వయంతో ఆడి కాంస్య పతకాన్ని సాధించింది. జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీపడి పతకాలు సాధించడం తెలంగాణ బ్యాడ్మింటన్‌కు గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాలతో జ్ఞాన దత్తు, అఖిల్ రెడ్డి, శౌర్య కిరణ్, కీర్తి మంచాల తెలంగాణ బ్యాడ్మింటన్ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటిచెప్పారు. విజేతల విజయాల పట్ల తెలంగాణ బ్యాడ్మింటన్ వర్గాలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

వివాహ వేడుక హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల పట్టణంలోని బీసీ. కాలనీ చెందిన దర్శేల్లి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న బి.యస్.కేశవ్ .మరియు బి.ఆర్.ఎస్,పార్టీ నాయకులు బి.కోటేష్.చిత్తారికిరణ్. కమ్మరి రాము. కేశవులు.నూతన వధూవరులను ఆశీర్వదించడంజరిగింది.ఈకార్యక్రమంలో :- బంధువులు తదితరులు పాల్గొన్నారు

జడ్చర్లలో పాలనపై ఎమ్మెల్యే వ్యాఖ్యలే ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నాయి - - బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పండరీనాథ్ రాథోడ్

సికె న్యూస్ ప్రతినిధి :జడ్చర్ల నియోజకవర్గంలో గత కొద్దిరోజులుగా వెలువడుతున్న వార్తలు, ప్రజాప్రతినిధుల బహిరంగ వ్యాఖ్యలు ప్రజలను తీవ్ర అయోమయానికి గురిచేస్తున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జడ్చర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పండరీనాథ్ రాథోడ్ అన్నారు. ముఖ్యంగా నవంబర్ 16, 2026న జడ్చర్లలో నిర్వహించిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నవంబర్ 17న పలు వార్తా మాధ్యమాల్లో వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారిందన్నారు. ప్రభుత్వ అధికారుల అవినీతి కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, కాంట్రాక్టర్ల నుంచి ప్రభుత్వ పనుల బిల్లులు క్లియర్ చేయడానికి 10 నుంచి 20 శాతం వరకు కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారని, రూ.5 లక్షల సిమెంట్ రోడ్డు పనికి సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ (వీడీ) నమోదు చేయడానికి కూడా కమిషన్ అడుగుతున్నారని పేర్కొన్నారని గుర్తుచేశారు. అంతేకాకుండా, తాను స్వయంగా ఒక వ్యక్తి పని చేయాలని అధికారిని కోరినా పట్టించుకోలేదని, అదే వ్యక్తి రూ.15 వేల లంచం ఇవ్వగానే పని పూర్తయిందని ఎమ్మెల్యే వెల్లడించినట్లు వార్తలు వచ్చాయని తెలిపారు. అయితే, అధికారంలో ఉన్న పార్టీకి చెందిన ఎమ్మెల్యేనే తన ప్రభుత్వంలోని అధికారులపై ఇంత తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేస్తూ, ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుంటే, రాష్ట్రంలో అసలు పాలన ఎలా సాగుతోందనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోందని పండరీనాథ్ రాథోడ్ అన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ఎవరిది? అధికారులపై అవినీతి ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే, వాటిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదు? ప్రజాప్రతినిధుల ఆదేశాలకే అధికారులు స్పందించని పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల సమస్యలకు పరిష్కారం ఎలా లభిస్తుంది? కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే సంబంధిత అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది? జడ్చర్ల నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు స్పష్టమైన కార్యాచరణ ప్రకటిస్తుంది? అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు కావాల్సింది నాయకుల మధ్య పరస్పర ఆరోపణలు కాదు, ప్రభుత్వ ప్రకటనలు కాదు, క్షేత్రస్థాయిలో కనిపించే అభివృద్ధి, అవినీతికి తావులేని పారదర్శకమైన పాలన, అధికారుల జవాబుదారీతనం, సామాన్యులకు సకాలంలో ప్రభుత్వ సేవలు, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారాలని పండరీనాథ్ రాథోడ్ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులే ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం నిలబెట్టుకోవాలంటే మాటలకే పరిమితం కాకుండా చేతల్లో జవాబుదారీతనం చూపించాలని ఆయన పేర్కొన్నారు.



భూ కబ్జా, నకిలీ డాక్యుమెంట్ల సృష్టి కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

భూ యజమానుల అనుమతి లేకుండా ఇతరుల భూములను అక్రమంగా ప్లాట్లుగా మార్చి విక్రయం
నకిలీ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (ఎూూ) డాక్యుమెంట్ సృష్టించి మోసానికి పాల్పడిన నిందితులు
నకిలీ పత్రాలను సృష్టించిన డాక్యుమెంట్ రైటర్ అరెస్ట్.
ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :భూ యజమానుల అనుమతి లేకుండా వారి భూములను అక్రమంగా కబ్జా చేసి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇతరులకు విక్రయిస్తూ మోసాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను ఆదిలాబాద్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.

కేసు వివరాలు:
ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఫిర్యాదుదారుడు అనంత్ కుమార్ సమ్నాని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.
ఫిర్యాదుదారుడికి సంబంధించిన రణదివెనగర్ శివారులోని సర్వే నంబర్ 64/2/3 పరిధిలో గల భూమికి సంబంధించి నిందితుడు మహమ్మద్ నవీద్ అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో భూమి యజమాని నుంచి వివిధ వ్యక్తులు భూమిని కొనుగోలు చేయగా, వాటికి సంబంధించిన సర్వే నంబర్లు, విస్తీర్ణాలు వేర్వేరుగా కేటాయించబడ్డాయి.ఈ క్రమంలో నిందితుడు నవీద్ తనకు సంబంధించిన భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించడంతో పాటు, ఫిర్యాదుదారుడికి చెందిన భూమిని కూడా తనకు హక్కు లేకపోయినా అక్రమంగా ప్లాట్లుగా చూపించి ఇతరులకు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి.అంతేకాకుండా 2025లో సదరు భూములకు సంబంధించి నకిలీ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (ఎూూ) డాక్యుమెంట్ నంబర్ 6811/2025ను సృష్టించి, డాక్యుమెంట్ రైటర్ సయ్యద్ మున్నవర్ ఖాన్‌తో కలిసి ఫిర్యాదుదారుడికి చెందిన భూమిని అక్రమంగా ఇతరులకు విక్రయించేందుకు ప్రయత్నించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందడంతో ఆదిలాబాద్ రూరల్ పోలీసులు జతీ.చీశీ.445/2026 ఖ/ూవఽ. 329(3), 324(4), 338, 336(3), 340(2), 318(4) తీ/ఽ 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ నవీద్, డాక్యుమెంట్ రైటర్ సయ్యద్ మున్నవర్ ఖాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసుకు సంబంధించిన భూమి రికార్డులు, డాక్యుమెంట్లపై తదుపరి విచారణ కొనసాగుతోంది.

నిందితుల వివరాలు :
-1: మహమ్మద్ నవీద్ (31), ం/శీ మసూద్, వడ్డెర కాలనీ, ఒస్మానియా మసీదు సమీపం, ఆదిలాబాద్.
-2: సయ్యద్ మున్నవర్ ఏ సయ్యద్ మున్నవర్ ఖాన్ (31), ం/శీ మన్నన్, వృత్తి డాక్యుమెంట్ రైటర్, తాటిగూడ, ఆదిలాబాద్.

ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా మాట్లాడుతూ:
ఇతరుల భూములను అక్రమంగా కబ్జా చేయడం, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించడం, తప్పుడు పత్రాల ఆధారంగా భూములను విక్రయించడం తీవ్రమైన నేరాలని తెలిపారు. భూములు కొనుగోలు చేసే ముందు సంబంధిత డాక్యుమెంట్లు, యాజమాన్య హక్కులు, రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించుకోవాలని ప్రజలకు సూచించారు. ఇలాంటి భూ మోసాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అరెస్టు నందు ఎస్ఐ వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బాలికల భద్రతపై అవగాహన కలిగి ఉండాలి --ూూజూూ చట్టంపై మాట్లాడిన మధిర సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. ప్రశాంతి



మధిర నవంబర్ 21(సికె న్యూస్)మధిర, ఎరుపాలెం లో బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. ప్రశాంతి పేర్కొన్నారు.శనివారం మండలం కేంద్రం లోని గురుకుల బాలికల పాఠశాల- కళాశాలలో నిర్వహించిన న్యాయచైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. బాలల భద్రత, లైంగిక వేధింపుల నివారణ చట్టపరమైన అవగాహన కల్పించారు. బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పోక్సో యాక్ట్ -2012 గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని, లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, తీవ్రమైన లైంగిక నేరాలకు సంబంధించి చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు.
బాలికలు తమకు ఎదురయ్యే అసభ్య ప్రవర్తన, వేధింపులు, బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలిసిన వ్యక్తులైనా, బంధువులైనా తప్పుగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోరాదని వివరించారు.బాలికలకు ఏదైనా అన్యాయం జరిగినప్పుడు బాధితురాలిని నిందించకుండా, ఆమెకు అండగా నిలవాలని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర సేవల నంబర్ 112 గురించి వివరించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలికల సమస్యలను ఓపికగా వినాలని, వారికి భయరహిత వాతావరణం కల్పించాలని, బాలికల భద్రత అనేది కేవలం కుటుంబ బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.“బాలికల భద్రతే సమాజ భద్రత, బాలికల గౌరవమే దేశ గౌరవం” అని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చావలి రామరాజు,సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చింతల గోపాల్, నంబూరి జనార్దనరావు, గంధం శ్రీనివాసరావు , పల్లపోతు కృష్ణారావు, ఎం సతీష్,వి మాధురితేజ,సందీప్,ఐసీడీఎస్ సీడీపీఓ జి కృష్ణశ్రీ , ఎస్ఐ రమేష్ కుమార్,స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి,కోర్ట్ సూపరింటెండెంట్ సురేంద్రమణి,లీగల్ సెల్ అథారిటీ నిర్వాహకులు సూర్య నారాయణ,ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్స్ వెంకట్,సుజాత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా తో.. పేద కుటుంబాలకు భరోసా.

ఎంపీడీఓ చిన్నరెడ్డి



సీ కే న్యూస్ చేగుంట :తెలంగాణలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని చేగుంట ఎంపీడీఓ చిన్న రెడ్డి అన్నారు. ‘ప్రతి ఇంటికి ఒక భరోసా’ అనే నినాదంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం చేగుంట మండల పరిదిలోని చందాయిపేట్ గ్రామం లొ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కుటుంబ పెద్ద కు ఏదైనా అనుకోని ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా జీవిత బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రతి కుటుంబానికి భద్రత, భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామ సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా,తహసిల్దార్ బాల్ లక్ష్మి,ఎంపీడీవో చిన్న రెడ్డి , ఎంపీఓ ప్రకాష్ , మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ ఖాజా అన్వోద్దీన్, ఇరిగేషన్ ఏఈ, మిషన్ భగీరథ, హౌసింగ్ ఏఈ రియాజోద్దీన్, టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి జన్మదిన వేడుకలు & పెళ్ళికొడుకు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ 18వ వార్డ్ చెందిన తమ్ముడు విజయ్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలు లిఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి లి హాజరై చిన్నారికి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.
అదేవిధంగా 2వ వార్డ్ చెందిన ప్రతాప్ రెడ్డి కుమారుడు ని పెళ్లి కొడుకు వేడుకలో లిఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి లి పాల్గొని పెళ్ళికొడుకు కానుక ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీనరసమ్మ, మాజీ కౌన్సిలర్ నరహరి గౌడు, మాజీ ఎంపిటిసి శివలీల, మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ రాధారెడ్డి, నాయకురాలు రాధా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మధిర స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేకల ఉపేంద్ర కృష్ణవేణి కుమారుడి పవన్ కృష్ణ పుట్టినరోజు వేడుకలు



మధిర నవంబర్ 21(సికె న్యూస్)మధిరసాయిబాబా గుడి నందు మధిర స్విమర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యుల మధ్య స్విమ్మర్ మేకల పవన్ కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు
ఈ సందర్భంగా తూములూరి రాజా షేక్ జానీ బొడ్డుపల్లి రామకృష్ణ మాట్లాడుతూ మేకల ఉపేంద్ర ఈరోజు ఆర్ వి సిండికేట్ ద్వారా అయ్యప్ప స్వాములకు వారి అబ్బాయి పుట్టినరోజు సందర్భంగా అందరికీ సద్ది ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం పుట్టినరోజు కార్యక్రమాలు అయ్యప్ప స్వాములు మధ్య జరుపుకోవడం మా స్విమ్మింగ్ మిత్రులు భాగస్వామ్యం కావడం మా అసోసియేషన్ కు ఆనందించదగ్గ విషయం అని వారు పేర్కొన్నారుఈ సందర్భంగా జంగా శ్రీనివాస్ రెడ్డి లింగంపల్లి అప్పారావు శాఖమూడి బ్రహ్మయ్య మేకల ఉపేంద్ర కృష్ణవేణి దంపతులను శాలువాతో సత్కరించినారు చల్లా సత్యనారాయణ బొకే అందజేసి శుభాకాంక్షలు అందజేసినారుఈ కార్యక్రమంలో పాల్గొన్న చెరుకూరి కృష్ణారావు వెలివేల శ్రీధర్ కస్తాల సతీష్ ఇన్ ప్లేల్ రాము మాచర్ల శ్రీనివాసరావు ఎర్రమల సాంబశివారెడ్డి స్వామి వేమిరెడ్డి పిచ్చిరెడ్డి(ఫైర్)జనగాం వెంకన్న కొత్తూరు నరసింహారావు దాచేపల్లి రాము షేక్ సుకూర్ సంబూరి మురళి ఒట్టే సైదులు లింగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారుద

విశ్రాంతి ఉపాధ్యాయురాలు రాయపాటి సుధారాణికి నివాళులు అర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర నవంబర్ 21(సికె న్యూస్) మధిర రైల్వే స్టేషన్ రోడ్డుప్రక్కనందలి డబ్బాకుల పుల్లయ్య వీధిలోని శ్రీ మైనేని శ్రీహరిబాబు సతీమణి విశ్రాంత ఉపాధ్యాయురాలు రాయపాటి సుధారాణి గారు (స్వర్గీయ రాయపాటి వెంకటయ్య రెండవ కుమార్తె) అనారోగ్యంతో మృతి చెందారు వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం మధిర మున్సిపల్ టీడీపీ కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ కుమార్ సీనియర్ టీడీపీ నాయకులు చెరుకూరి కృష్ణారావు తదితరులు

మధిర మున్సిపాలిటీ అభివృద్ధి ఎప్పుడు, ఇచ్చిన ఆ మీరు నెరవేర్చిదిప్పుడు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాపట్ల రమేష్



మధిరనవంబర్21((సికె న్యూస్)
మధిర లో ంఎ స్మశాన వాటిక లో అభివృద్ధి పనులు ఎప్పుడు మొదలు పెడుతారు ాఎ కమ్యూనిటీ హల్ దగ్గర మౌలిక సదుపాయాలు ఎప్పుడు కల్పిస్తారుమున్సిపల్ ఎన్నికలకోసం ఇచ్చిన హామీలు అమలుచేసేది ఎప్పుడు
హడావిడి గా శంకుస్థాపనలు చేసిన నాయకులు ఎందుకు పనులు ప్రారంభించలేదు
మధిర మున్సిపల్ ఎన్నికల ముందు, డిప్యూటీ సీఎం బట్టి మధిర డెవలప్మెంట్ పేరుతో కమిటీ ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో ఉన్న 22 వార్డ్ లల్లో మౌలికసాదుపాయాలు కోసం కోట్ల రూపాయలు ఇస్తున్నాం అని హడావిడి గా డెవలప్మెంట్ కమిటీ నాయకులు, మరియు అధికారులు శంకుస్థాపన లు చేయటం జరిగింది, తరువాత జరిగిన ఎన్నికల్లో 22కి 21 వార్డులు కాంగ్రెస్ దాని మిత్రపాక్షము గెలవటం జరిగింది మున్సిపాలిటీలో పాలకవర్గం వచ్చి ఎనిమిది నెల్లలు అవుతున్న ంఎ స్మశానం వాటికలో కానీ, ంఎ కమ్యూనిటీ హల్ వద్ద కానీ ఇప్పటివరకు పని ప్రారంభించలేదు ంఎ లు అంటే ఇంత చిన్నచూపు ఎందుకు ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి ంఎ స్మశానం వాటికలు మరియు ంఎ కమ్యూనిటీ హల్ వద్ద పనులు ప్రారంభిచాలని డిమేండ్ చేస్తున్నాం లేదంటే స్థానిక ంఎ కాలనీ ప్రజలతో కలసి మున్సిపల్ ఆఫిసు ను ముట్టడిస్తామనిహెచ్చరిస్తున్నాం..

ఆదర్శ గ్రామంలో ఇందిరమ్మ బీమా రూ.5 లక్షల పథకం ప్రారంభం

మధిర నవంబర్ 21(సికెన్యూస్) మధిర మండలం కృష్ణాపురం (మునగాల) ఆదర్శ గ్రామంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా రూ.5 లక్షల పథకాన్ని శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఇందిరమ్మ బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడం, అనుకోని విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు,డి ఎల్ పి ఓ రాంబాబు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్, బ్లాక్ కాంగ్రెస్ సూరంశెట్టి కిషోర్, ఇన్చార్జులు అద్దంకి రవికుమార్, పులిబండ్ల చిట్టిబాబు, ఉపసర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వేల్పుల చెంచయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్రావు, యూత్ కాంగ్రెస్ నవీన్ రెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, వెంకటాపురం సర్పంచ్ పరుచూరి హరినాథ్, వెంకటాపురం గ్రామ ఉపసర్పంచ్ రఘు, ఖమ్మంపాడు సర్పంచ్ బట్ట అంజనబాబు, అల్లినాగారం సర్పంచ్ కృష్ణకుమారి, కాజీపురం సర్పంచ్ అయేషా కమాల్, వార్డ్ మెంబర్ కత్తి భాస్కరరావు గుజ్జరవి జరపల రమేష్, జానీ జాకీర్ గొల్లమందల శీను, రాము పంచాయతీ సెక్రటరీలు గ్రామస్తులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.





మత్స్యకారుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పెద్దపల్లి సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి



మల్దకల్ నవంబర్21: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పెద్దపల్లి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి గ్రామంలో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మత్స్యకారులతో కలిసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మత్స్యకారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తరతరాలుగా మత్స్యకార వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు, వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఆకాంక్షించారు.మత్స్యకారులు కేవలం తమ వృత్తికే పరిమితం కాకుండా ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకార కుటుంబాల్లోని పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధిస్తూ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలో మత్స్యకారుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వంటి కార్యక్రమాలు మత్స్యకారుల ఐక్యతను, వారి వృత్తి ప్రాధాన్యతను, హక్కులు మరియు సంక్షేమంపై అవగాహనను పెంపొందిస్తాయని పలువురు నాయకులు పేర్కొన్నారు. మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారామిరెడ్డి, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు డీటీడీసీ నరసింహ, తాలూకా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు టీఎన్ఆర్ జగదీశ్, పావనంపల్లి సర్పంచ్ రాజేశ్వరి రామాంజనేయులు, కౌన్సిలర్ నర్సింహులు పాల్గొన్నారు.అదేవిధంగా మత్స్యకారుల సంఘం నాయకులు దడవాయి నర్సింహ, చాపల చిన్న, ఉపసర్పంచ్ లక్ష్మి నరసింహ, వార్డు సభ్యులు పావని వెంకటేష్, అంజనమ్మ సవారి, గుడిసె కిష్టన్న, గ్రామస్తులు రామాంజి, ఈశ్వరన్న, అంజి, లక్ష్మన్న, ఉల్వ నర్సింహ, ప్రభాకర్ తదితరులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు సేంద్రియ ఎరువుల తయారీ ఆధునిక సాగు పద్ధతి పై అవగాహన



మల్లాపూర్‌లో వర్మీ కంపోస్టు తయారీ, ప్రో ట్రేలలో నారు పెంపకంపై రైతులకు శిక్షణ

మల్లాపూర్ సర్పంచ్ చిట్టిడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వర్మీ కంపోస్ట్ తయారు శిక్షణ

షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 21: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటావు), రాజేంద్రనగర్ వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన మల్లాపూర్‌లో శనివారం వర్మీ కంపోస్టు తయారీ, ప్రో ట్రేలలో నారు పెంపకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జి. మంజులత, డాక్టర్ కె. భాను రేఖ, డాక్టర్ ఏ. గీత, డాక్టర్ డి. రజని పాల్గొని రైతులకు పలు వ్యవసాయ మెళకువలను వివరించారు.
వర్మీ కంపోస్టు తయారీ విధానం, వర్మీ వాష్ తయారీ, వాటి ప్రయోజనాలు, వివిధ పంటలకు వినియోగించాల్సిన మోతాదులపై అవగాహన కల్పించారు. ప్రో ట్రేలలో నారు పెంపకానికి అవసరమైన మిశ్రమం తయారీ, ట్రేలలో విత్తనాలు విత్తే పద్ధతి, నారుదశలో చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు.అలాగే తీపి మొక్కజొన్న సాగు విధానం, చీడపీడల నివారణ చర్యలు, తీపి మొక్కజొన్నతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్షల ప్రాధాన్యతను వివరిస్తూ, మట్టి పరీక్షల కోసం సరైన పద్ధతిలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్‌కు చెందిన ఏ.ఈ ల్ పి.విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి గోపాల్ నాయక్‌తో పాటు సుమారు 25 మంది రైతులు పాల్గొని శిక్షణ పొందారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి, నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

2లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే సతీమణి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల పరిధిలోని లతిపురం గ్రామానికి చెందిన ఆవుల రాధా ఎ/శి రంగాపురం కుమార్ రెడ్డి కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి లెటర్ ను లిగద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి లి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, సర్పంచ్ రాముడు నాయకులు రాజారెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో లి శేట్టి ఆతుకుర్ రఘు లి నూతన గృహప్రవేశానికి హాజరై, ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు....బి.యస్. కేశవ్ కి శాలువా తో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు శేట్టి ఆతుకుర్ రఘువీర వెంట, మున్సిపల్ కౌన్సిలర్స్ , టిఎన్ఆర్ జగదీష్ సంపూర్ణ హోటల్ నరసింహ. మోహన్ యాదవ్ బి.ఆర్.ఎస్.పార్టీ. నాయకులు చిత్తారి కిరణ్. కమ్మరి రాము. తదితరులు పాల్గొన్నారు

చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల టాపర్స్ గా నిలిచిన భరత్ స్కూల్ విద్యార్థులు:-



మధిర నవంబర్ 21(సికె న్యూస్)
మధిర లో సిపిఎస్ స్కూల్ నందు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మధిర మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న భరత్ స్కూల్ విద్యార్థులు 1.జె. మోక్షిత్ కృష్ణ2 మాదాల. దీక్షశ్రీ 3.శీలం.సాయిప్రనీత వీరిని పాఠశాల డైరెక్టర్ విద్యాలత వెంకటరెడ్డి మరియు ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, టీ ఉమా డీన్ కటికల రవీందర్ రెడ్డి ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రియాంక మేడం, స్రవంతి మేడం మరియు. సిబ్బంది అభినందించారు.

జేపీ దర్గా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, మహిళల భద్రతపై అవగాహన కల్పించిన ఇన్‌స్పెక్టర్ నాగార్జున రెడ్డిలి



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 21: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కొత్తూరు మండలం జెపి దర్గాలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల్లో భాగంగా జేపీ దర్గా వద్ద ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో కొత్తూరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జున రెడ్డి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్,నాగార్జునరెడ్డి ,మాట్లాడుతూ.ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ బెదిరింపుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలని వివరించారు.అదేవిధంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయాల్లో పోలీసుల సహాయం పొందేందుకు డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఈవ్ టీజింగ్, వేధింపులకు పాల్పడటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవిస్తూ,సమాజంలో,బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత భద్రత, బాలల హక్కులు, పోక్సో (పి ఓ సి స్ ఓ) చట్టం, ఆన్‌లైన్ భద్రత తదితర అంశాలపై కూడా అవగాహన కల్పించారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి తమ భవిష్యత్తును మంచి మార్గంలో తీర్చిదిద్దుకోవాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా సుమారు 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల గౌరవం, బాలల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించి వారిని చైతన్యపరిచారు.

ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

డిసెంబర్ 9లోగా వెబ్‌సైట్ ప్రారంభించాలి -- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 22:కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న డిమాండ్ చేశారు. ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా మేడారంలోని జంపన్న వాగు నుంచి సమ్మక్క--సారలమ్మ గద్దెల వరకు నిర్వహించనున్న ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, డిసెంబర్ 9వ తేదీలోగా ఉద్యమకారుల కోసం వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమకారుల తదుపరి కార్యాచరణ రూపొందించేందుకు మహా పాదయాత్ర అనంతరం మేడారంలో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పాదయాత్రకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు, ఉద్యమకారిణులు, అన్ని మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జోగు అంజన్న ఒక ప్రకటనలో కోరారు.

ఎమ్మెల్యే కోరం కనకయ్య చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించిన ప్రజాకవి జయరాజు



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు. (జి కళ్యాణ్)నవంబర్ 21. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం లో తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను చైతన్యపరిచి,ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను తన గళంతో వినిపించిన ప్రజాకవి, ఉద్యమకారుడు జయరాజు ఈరోజు ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జయరాజు గారు ఎమ్మెల్యే కోరం కనకయ్య తన చిత్రపటాన్ని బహుకరించి, శాలువాతో ఘనంగా సత్కరించారు తెలంగాణ ఉద్యమంలో ప్రజాకళాకారుల పాత్ర,ప్రజల గొంతుకగా నిలిచిన జయరాజు గారి గత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, కొ ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, మాజీ మండల అధ్యక్షులు పులి సైదులు,మాజీ అత్మకమిటి చైర్మెన్ మూతి క్రిష్ణ తదితరులు ఉన్నారు.

ప్రపంచ మత్స్యకారుల జెండాను ఆవిష్కరించిన తెలుగు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని రెండో రైల్వే గేట్ సమీపంలో తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి, ముదిరాజ్ జెండాను జిల్లా అధ్యక్షుడు కబీర్ దాస్ నరసింహులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమానికి రూ. 1,000 కోట్లు, మత్స్యశాఖకు రూ. 3,000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి జనాభా ప్రాతిపదికన ముదిరాజులకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తోట జనార్ధన్, టీఎన్ఆర్ జగదీష్, లక్ష్మన్న, డాక్టర్ నర్సింగారావు, అడ్వకేట్ పాండు, మధురాములు, రమేష్, వంట భాస్కర్, కౌన్సిలర్ నరసింహ, సర్పంచులు, సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొండుర్గ్ మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.. పలు బ్రిడ్జిల ప్రారంభం

హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవాలు, గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన.. స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

షాద్ నగర్ నియోజకవర్గ కొండుర్గ్, సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 21:షాద్ నగర్ నియోజకవర్గ కొండుర్గ్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శ్రీకారం చుట్టారు. శనివారం పులుసుమామిడి, మహదేవ్‌పూర్, ఉత్తరాసుపల్లి, ముట్పూర్, టేకులపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పులుసుమామిడి--మహదేవ్‌పూర్ గ్రామాల మధ్య రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉత్తరాసుపల్లి గ్రామంలోని సబ్‌స్టేషన్ సమీపంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన రెండు హై లెవెల్ బ్రిడ్జిలను ప్రారంభించారు. ముట్పూర్ గ్రామంలో రూ. 50 లక్షలతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
టేకులపల్లి గ్రామంలో రూ. 1.20 లక్షల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని, రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపడుతున్నామని, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనిత జితేందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, కే.కే. కృష్ణ గౌడ్, వజ్రమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాదిక్, సర్పంచులు చందన గోవర్ధన్ గౌడ్, విక్రమ్ రెడ్డి, యాదమ్మ, యాదయ్య, శేఖర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అనూష రవీందర్ రెడ్డి, రమేష్, రమేష్ కుమార్, గోపాల్ నాయక్, శారద నర్సింహులు, అంజయ్య, జంగమ్మ, శ్రీకాంత్, నరేందర్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఇంగ్లీష్ ఉపన్యాస పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన చిన్న మండవ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధి లో నవంబర్ 21 ఈ ఎల్ టి ఈ మండలస్థాయి ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఇంగ్లీష్ ఉపన్యాస , వ్యాసరచన పోటీలు జరిగాయి.
1. ఈ పోటీలో సీనియర్స్ ఉపన్యాస పోటీల్లో నాగెల్లి గీతిక(10 వ తరగతి- జిల్లా పరిషత్ చిన్నమండవ) ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.
2. జూనియర్ ఉపన్యాస పోటీలో బండి దీక్షిత (8 వ తరగతి
3. జిల్లా పరిషత్ హై స్కూల్ చిన్నమండవ) ద్వితీయ స్థానం సాధించింది.
ఈ పోటీలో మండలంలోని అన్నీ హైస్కూల్స్ విద్యార్థులు పాల్గొనగా చిన్నమండవ గ్రామ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ రామచంద్ర రావు ఉప సర్పంచ్ మాధవి వార్డు మెంబెర్స్, గ్రామపెద్దలు, వివిధ సంఘ నాయకులు, పాఠశాల హెడ్మాస్టర్ రాంబాబు & స్టాఫ్ మరియు విద్యార్థులు మరియు గ్రామ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించడానికి కృషి చేసిన ఇంగ్లీష్ టీచర్ కే మంజుల కి కూడా అభినందనలు తెలియజేయడం జరిగింది.

పేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

జవీ=ఖీ చెక్కులను పంపిణీ చేసిన సరిత తిరుపతయ్య

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా ఉంటాం -- సరిత తిరుపతయ్య



గద్వాల నవంబర్21:గద్వాల నియోజకవర్గ పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఎ+హా+ణజఖీా చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రుల్లో వైద్యం పొందేందుకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో గొప్ప భరోసాగా నిలుస్తోందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స పొందలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని, ముఖ్యంగా నిరుపేదలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తామని సరిత తిరుపతయ్య భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, టౌన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ దివస్ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రతిజ్ఞ దివస్ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలం నాగులవంచ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు స్వేరోస్ ఆశయాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా స్వేరోస్ వ్యవస్థాపక ఆశయాలు, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆలోచనలు, లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. స్వేరోస్ ప్రధాన ఆశయాలైన అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం గురించి వివరంగా మాట్లాడారు. విద్య ప్రతి ఒక్కరికీ అందాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆర్థికంగా స్వావలంబన సాధించాలని, ఆత్మగౌరవంతో జీవించాలని సూచించారు. అలాగే తీజ్ ప్రాముఖ్యతను కూడా తెలియజేస్తూ, ఈ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు.డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆశయాలకు అనుగుణంగా విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వక్తలు సూచించారు. విద్యతో పాటు సామాజిక చైతన్యం, సమానత్వ భావన, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కొండ్రు రామచంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమపొంగు శ్యాంసుందర్, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, స్వేరోస్ సభ్యులు, నాగులవంచ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కైట్స్ విద్యా విహార్ విద్యార్థులు



అచ్యుతాపురం, సి కె న్యూస్ ప్రతినిధి కైట్స్ విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఏడో తరగతి చదువుతున్న పి. భవిష్ అండర్-15 విభాగంలో రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు, పి. వెంకటేష్ అండర్-14 విభాగంలో ఎస్‌జీఎఫ్‌ఐ సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.. విద్యార్థుల విజయంపై పాఠశాల కరస్పాండెంట్ రెడ్డి గణేష్, ప్రిన్సిపాల్ ప్రసన్న, డైరెక్టర్ ప్రియాంక, పీడీ శివాజీ, ఉపాధ్యాయులు విద్యార్థుల్ని అభినందించారు. కైట్స్ విద్యా విహార్ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఆకాంక్షించారు.

గ్రామ "ఐక్యతకు" నిదర్శనం.

- 37 ఏళ్ల తర్వాత కవిటి మేజర్ పంచాయితీ సర్పంచ్ ఏకగ్రీవం.
- సర్పంచ్ గా ప్రవల్లిక.



కవిటి సి కె న్యూస్ ప్రతినిధి కవిటి మండలంలో చరిత్ర పునరావృతమైంది. సుమారు 37 ఏళ్ల తర్వాత మేజర్ పంచాయతీ కవిటి సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. గ్రామ ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మొగిలిపురి ప్రవల్లిక (పాండవ రామారావు కుమార్తె) కవిటి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు, యువకులు, మహిళలు ఆమెకు సంపూర్ణ మద్దతు తెలిపి ఏకగ్రీవం చేశారు. 37 ఏళ్ల తర్వాత మళ్లీ ఏకగ్రీవం జరగడం కవిటి గ్రామ ఐక్యతకు, గ్రామస్తుల పరిపక్వతకు నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల్లో పోటీ లేకుండా, గొడవలు లేకుండా గ్రామమంతా ఒక్కటై ప్రవల్లికను ఎన్నుకోవడం అభినందనీయమన్నారు.

ఏకగ్రీవం అనంతరం గ్రామంలో సంబరాలు మిన్నంటాయి. ప్రవల్లికకు గ్రామ ప్రజలు, పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కవిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని నూతన సర్పంచ్ ప్రవల్లిక హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కింతాడ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా బరిలోకి కన్నూరు సూర్యనారాయణ.



కె.కోటపాడు, సి కె న్యూస్ ప్రతినిధి నవంబరు 21:కూటమి పార్టీల మద్దతుతో మండలంలో కింతాడ పంచాయతీ సర్పంచ్ పదవికి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కన్నూరు సూర్యనారాయణ(కె.ఎస్.ఎన్) శనివారం కోలాహలంగా నామినేషన్ వేశారు. కింతాడ ఎంపీటీసీ సభ్యులు బత్తి శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యులు కశిరెడ్డి అప్పలనాయుడు, నాయకులు బండారు అక్కన్నపాత్రుడు, బత్తి వెంకటరమణ, కింతాడ టీడీపీ ప్రధాన కార్యదర్శి జోగ దేముడు,ఎంపీటీసీ మాజీ సభ్యులు ఒమ్మి వెంకటరావు, వెంటరాగా కె.ఎస్.ఎన్. నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.అంతకు ముందు కింతాడ పంచాయతీ గ్రామాల ప్రజలు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అనుచరులు వేలాదిగా కూండ్రపువానిపాలెం నుంచి కె.ఎస్.ఎన్.వెంట బైక్ లు, ఆటోలతో ర్యాలీగా అట్టహాసంగా వెళ్ళారు. కె.కోటపాడు సచివాలయంవద్ద నామినేషన్ కేంద్రం వరకూ కోలాటాలు, తప్పెట గుల్లు ప్రదర్శనలతో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.తన విజయానికి ఆకాంక్షిస్తూ అభిమానంతో మద్దతుగా, స్వచ్ఛందంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు అని కె. ఎస్. ఎన్.తన స్వగృహంవద్ద మీడియా సమావేశంలో అన్నారు.ఈ కార్యక్రమాలో బీజేపీ నాయకులు బండారు రవితేజ పాత్రుడు,కూండ్రపు గంగు నాయుడు, జనసేన నాయకులు కదుపుట్ల గంగునాయుడు, బొట్ట పాలవెల్లి తదితరులు పాల్గొన్నారు.

కాఫెడ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సాంస్కృతిక సంబరాలు.



- "విద్యార్థుల మేధాశక్తికి మరింత మెరుగు పెడుతున్న కాఫెడ్ సంస్థ."
- "ఘనంగా నిర్వహించిన కళా ప్రదర్శనలు.."
- "200 మంది విద్యార్థులు, యువత ఉత్సాహభరిత భాగస్వామ్యం"


"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్."విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వెంకటాపురంలోని కాఫెడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఆటపాటలు, నృత్య ప్రదర్శనలతో సందడిగా సాగింది...ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాయకులగూడెం ప్రాథమిక పాఠశాల, పాత్రపురం, మంగవాయి, అంకన్నగూడెం ఎంపీపీఎస్, రామచంద్రపురం ఎంపీయూపీఎస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, బోదాపురం ఎంపీపీఎస్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు, యువత తమ ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పుస్తక జ్ఞానంతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించాల్సిన అవసరాన్ని ఈ వేదుక చాటిచెప్పింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శిరీష, వెంకటాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రామచంద్రపురం ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ, పాత్రపురం ప్రధానోపాధ్యాయులు నాగమణి, అంకన్నగూడెం ప్రధానోపాధ్యాయులు శ్రీలత, నాయకులగూడెం ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, కాఫెడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ కె. లూర్దు రాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమం ముగిసిన అనంతరం పాల్గొన్న విద్యార్థులందరికీ కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక అభివృద్ధి, సమాన అవకాశాలు కల్పించేందుకు కాఫెడ్ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని సంస్థ డైరెక్టర్ బ్రదర్ కె. లూర్దు రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాఫెడ్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి. హనుమంతు, వాజేడు మండల కోఆర్డినేటర్ జి. కామేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, యానిమేటర్లు, కాఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నిర్వాహకుల సమిష్టి సహకారంతో సాంస్కృతిక వేదుక విజయవంతంగా ముగిసింది.

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలి.. యువకులపై కేసులు ఎత్తివేయాలి

49వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మద్దతు

ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తాం



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సికే న్యూస్ ప్రతినిధి నవంబర్ 21:రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 49వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు సైతం దీక్షలకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సిద్ధాపూర్ ప్రజల భవిష్యత్తును, తమ ప్రాంతాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో శాంతియుతంగా పోరాటం చేస్తున్న యువకులపై కేసులు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ప్రజల పక్షాన నిలబడుతున్న యువతను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.జీఓ నంబర్ 641 విడుదలై ఇన్ని రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి సైతం స్పష్టత లేని సమాధానాలు చెబుతున్నారని విమర్శించారు. అసలు జీఓ నంబర్ 641ను ఎప్పుడు రద్దు చేస్తారు? సిద్ధాపూర్ ప్రజలకు ఎప్పుడు స్పష్టమైన హామీ ఇస్తారని ప్రశ్నించారు.

ప్రజల ఆందోళనలను అర్థం చేసుకోకుండా యువకులపై కేసులు పెట్టడం, వారిని అవమానించేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దుపై వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని బీజేపీ తరఫున డిమాండ్ చేశారు.ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తే బీజేపీ ఉద్యమానికి అండగా నిలుస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యూహం పై ఎమ్మెల్యేలు, కూటమి నేతలకు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం.



- 60 డివిజన్లలో పక్కా వ్యూహంతో విస్తృత ప్రచారం చేపట్టాలి.
- కార్పొరేటర్లతో పాటు మేయర్ అభ్యర్థి అఖండ విజయమే లక్ష్యం.
- నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశం

కోటబొమ్మాళి,సి కె న్యూస్ ప్రతినిధి :శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి నాయకులు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. నగరం లోని ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి కూటమి అభ్యర్థులకు ఓటు అభ్యర్థించాలని సూచించారు. కార్పొరేటర్ అభ్యర్థులతో పాటు మేయర్ అభ్యర్థి అఖండ విజయమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్, లోకం మాధవి, మేయర్ అభ్యర్థి డా. దానేటి శ్రీధర్, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, కూటమి ముఖ్య నాయకులు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రచార ప్రణాళికలపై సమగ్రంగా చర్చించారు. నగరం లోని 60 డివిజన్లలోనూ పక్కా వ్యూహంతో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి డివిజన్‌లో స్థానిక పరిస్థితులు, ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. మేయర్ అభ్యర్థితో పాటు అన్ని డివిజన్లలో కూటమి కార్పొరేటర్ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రచారంతోపాటు ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలకు దీటుగా సమాధానం చెప్పాలని, వారు లేవనెత్తుతున్న అంశాలను తేలిగ్గా తీసుకోకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికలను ఎట్టి పరిస్థితుల్లోనూ తేలిగ్గా తీసుకోవద్దని, ఒక్క ఓటు కూడా ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రచారంలో ప్రతి అంశానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు చేరువ కావాలన్నారు. కూటమి పార్టీల మధ్య ఐక్యత, సమన్వయమే ఎన్నికల కార్యాచరణలో కీలకమని మంత్రి పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు అందించిన మద్దతు, విజయాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. మున్సిపల్ ఎన్నికల్లో 94 శాతం సీట్లు, పరిషత్ ఎన్నికల్లో 96.4 శాతం సీట్లు కూటమి సాధించినట్లు గుర్తుచేశారు. బ్యాలెట్ అయినా, పోస్టల్ బ్యాలెట్ అయినా ఎన్నిక ఏదైనా ప్రజల తీర్పు కూటమికి అనుకూలంగా ఉందని తెలిపారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఎన్నికల బాధ్యతను స్వీకరించి క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజల మధ్య ఉండాలని, ప్రతి ఓటరును కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతు కోరాలని మంత్రి పిలుపునిచ్చారు. 60 డివిజన్లలోనూ సమష్టి కృషి, సమన్వయం, పక్కా వ్యూహంతో ముందుకు సాగుతూ కార్పొరేటర్ అభ్యర్థులతో పాటు మేయర్ అభ్యర్థి అఖండ విజయానికి కృషి చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం చేశారు.